**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.13-05-2026 బుధవారం సాయంత్రం గం.04-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

***

1/3- శ్రీ జి. వెంకట సాయి గారు విజయవాడ నగర పాలక సంస్థలో ప్రస్తుతము సూపరింటెండెంట్ గా పని చేయుచున్నానని, కొన్ని ఆరోగ్య కారణాల రీత్యా ది.31-07-2026వ తేదిన స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొనినానని, కనుక తనను ది.31-07-2026 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం.43 ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ రివైజ్డు పెన్షన్ రూల్స్ ప్రకారము నోటీసుగా భావించి స్వచ్ఛంద పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రివైజ్డు పెన్షన్ రూల్స్-43 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 20 సంవత్సరముల సర్వీసు లేదా 58 సంవత్సరములలోపు వయస్సు ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుందురు. సదరు అర్జీదారుడైన శ్రీ జి. వెంకట సాయి గారు ది:21-09-1990న జూనియర్ అసిస్టెంట్ గా సర్వీసులో చేరియున్నారు. దరిమిలా సీనియర్ అసిస్టెంట్ గా ది.14-03-2013న పదోన్నతి పొంది, దరిమిలా సూపరింటెండెంట్ గా ది.08-10-2025న పదోన్నతి పొంది, ప్రస్తుతం సర్కిల్-1 రెవెన్యూ సెక్షన్ నందు విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికి 35 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి పుట్టిన తేది.12-08-1969 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది:31-08-2031 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూలు 43 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 35 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:28-04-2026న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:28-04-2026న వారి లేఖ ద్వారా సదరు స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీ జి. వెంకట సాయి, సూపరింటెండెంట్ గారు ధృవీకరించియున్నారు. వారి నియామక అధికారము కౌన్సిల్ వారిదైయున్నందున, సదరు శ్రీ జి. వెంకట సాయి, సూపరింటెండెంట్ వారిని ది:31-07-2026 సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకుగాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(C1-107120/2026, ENo.125223)

13/5/26
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

13/5/26
H2
13.5.26

టు:
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, : కమీషనరు గారి టేబుల్ నకు,
,, : నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంతలక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

**<u>ఆర్ సి. ఎమ్2-103325/2021, తేది.13-05-2026</u>**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.13-05-2026 బుధవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ. 13/5/26

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.

నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

<u>ది.13-05-2026న జరిగిన కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానము</u>

| | |
|---|---|
| 1/3 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

// నకలు //

సెక్రటరీ, 13/5/26
విజయవాడ నగరపాలక సంస్థ.